# అమ్మ

*మోహన్ వల్లభజోశ్యుల (Mohan Vallabhajosyula)*

అండమునగాని బ్రహ్మాండమునగాని
పొందుగావలయు, పెంపుగోటినట్లైన
పెంపుకోఅనివారు సృష్టిలోకానరారు, మనలేఱు

పొందునకర్ధము దెలియవలెనన్న
ఎవరైన గావలయు "తల్లి" కాబోలు

పొందునీయగలవారు పోరు పోఱుద్రోవ
రానీరు, జ్ఞానమున స్వాభిమానమును
ప్రేమకావలయు నందఱియెడల బేధభావములేక

ఈఱీతినుండ తరమె మాతృమూర్తులకుఁ దప్ప

అసాధ్యములైన శక్తియుక్తులులేవు బ్రహ్మ, విష్ణు శివాదులకు, నైన

గావలసివచ్చె వాఱికి విద్య, సిరి, సౌభాగ్య సంపదలు

పంచియిచ్చుటకు ప్రేమతో వాటిని జీవకోటికి

జగన్మాతలౌ సరస్వతి, లక్ష్మి, పార్వతులు

నాజీవితమునఁ గంటి నేతల్లి హృదయం, నా తల్లిలో

పొందుగూర్చిన నొక ప్రేమమూర్తిగ
తల్లులందు విశ్వాసము సడలిపోదు సృష్టిలో

తల్లులమనుకొనేవారి ప్రేమ అందఱికి లభించినప్పుడు

శాంతి యెల్లెడల నెలకొన్నప్పుడు

Post your comments on this article